గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

సి.ఏం.ఎ.నెం.103/2016

ఉత్తర్వు:

*(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి ద్వారా వెలువరించబడినది.)*

క్రయ ఒప్పందము యొక్క, షరతుల ప్రకారం అమలును కోరుతూ, VII అదనపు జిల్లా న్యాయమూర్తి, ఖమ్మం నందలి ఓ.ఎస్.నెం.134/2013లోవాది, దావా షెడ్యూల్ ఆస్తిని మాడవ కక్షిదారులకు అన్యాక్రాంతము చేయుట నుండి, ప్రతివాదులను నిరోధించుటకు మధ్యంతర నిషేధ ఉత్తర్వు కొరకు ప్రార్ధన తిరస్కరించబడుట వలన వ్యధితులైన, ప్రస్తుత సి.ఏం.ఎ.ను దాఖలు చేసెను.

రికార్డులోని వాస్తవముల నుండి, ఆస్తి యొక్క అసలు, యజమానియైన ప్రతివాది నెంబరు.2, అప్పీలుదారుని పక్షములో క్రయ ఒప్పందమును అమలు చేయలేదనునది వివాదములో లేదు.అప్పీలు దారుని స్వంతంగా చూపినట్లుగా, ప్రతివాది నెంబరు. 2, క్రయ ఒప్పందమును ప్రతివాది పక్షమున అమలు చేయగా, ఈయన తనవంతుగా, ఆరోపించబడినట్లుగా అప్పీలుదారుని పక్షములో క్రయ పత్రమును అమలు చేసెను.

అప్పీలుదారునితో ఒప్పందములో ఎ బాధ్యత లేని ప్రతివాది నెం.2 లకు వ్యతిరేకముగా దావా నిర్వహింపబడదను క్రింది కోర్టు వ్యక్తపర్చిన సందేహము మా అభిప్రాయములో సరియైనదే. కానీ, ప్రతివాది నెం.2, అప్పీలుదారుని పక్షములో క్రయ దస్తావేజు తాను అమలుపరచెదనను హామీ పై ప్రతివాది నెం.1 తన కక్షిదారునితో క్రయ ఒప్పందము చేసుకొనేనని, అప్పీలుదారును విద్యావంతుడైన న్యాయవాది శ్రీ జి. తుహిన్ కుమార్, నివేదించెను. కానీ సంబంధిత కక్షిదారులు ప్రవేశ పట్టు సాక్ష్యముల ఆధారంగా దావాలోని ఈ అంశములను పరిష్కరించవలసిన అగ్యతమున్నది.

పైన చెప్పబడిన కేసులోని వాస్తవములపై, మూడవ కక్షిదారుల పక్షములో దావా షెడ్యూల్ ఆస్తికి అన్యాక్రాంతము చేయుట నుండి ప్రతివాదులను నిరోధించుటకు క్రింది

కోర్టు మొగ్గు చూపలేదు. కేసులోని అంశములను లోతుగా పరిగణించిన మీదట, క్రింది కోర్టు యొక్క ధృక్పధంలో మేము లోపము కనుగొనలేకపోవుచున్నాము.పైగా, దావా అపవిష్కృతంగా ఉండగా అతను దావాలో గెల్చినట్లయితే ఆస్తి బదిలీ అతను హక్కులకు భంగము కల్గించదు ఆస్తి బదిలీ చట్టము, 1882, సెక్షన్ 52, అప్పీలుదారుని ప్రయోజనములను కాపాడును.

పైన పేర్కొన్న పరిశీలనలకు లోబడి, సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టి వేయబడినది.

అప్పీలు కోటివేయబడిన క్రమంలో అప్పీలు దారుని మధ్యంతర ఉత్తర్వు కొరకు వేసిన సి.ఏం.ఎ.ఏం.పి.నెంబరు.233/2016 నిష్ఫలమైనదిగా కొట్టివేయబడినది.

న్యాయమూర్తి,సి.వి.నాగార్జున రెడ్డి

న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

*13 అక్టోబర్, 2016*